

రోదసిలో బ్రహ్మాండ సముద్రం

మహా సముద్రాల కన్నా 140 లక్షల కోట్ల రెట్లు పెద్దది
› 8


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



గురువారం THURSDAY 26.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+4 Pages: 10+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 201 ‖ వెల (Price) రూ.6.50 | ఏకాదశి

గురువారం, సూర్యోదయం: 6-44, సూర్యాస్తమయం: 5-49. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి రాత్రి 12-43 వరకు. నక్షత్రం: స్వాతి సాయంత్రం 6-09 వరకు. వర్జ్యం: రాత్రి 12-18 నుంచి రాత్రి 2-04 వరకు. రాహుకాలం: పగలు 1-39 నుంచి పగలు 3-02 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-26 నుంచి ఉదయం 11-10 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-51 నుంచి పగలు 3-35 వరకు. అమృతకాలం: ఉదయం 8-20 నుంచి ఉదయం 10-07 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



# 'రియల్' మూసీబత్!

## పునరుజ్జీవం కాదు.. కమర్షియల్ కూపం!

- రియల్ ఎస్టేట్ కోసం సర్కార్ ప్రణాళికలు
- వరల్డ్ బ్యాంకుకు ఇచ్చిన పీపీఆర్‌తో గుట్టురట్టు

మూసీ నదికి పునరుజ్జీవనం తేవడం... తద్వారా దిగువన నల్లగొండ జిల్లా రైతులను మురికి మూసీ నుంచి విముక్తి కల్పించడం... కాంగ్రెస్ సర్కారు చెప్తున్న ఈ మాటలన్నీ ఒట్టి బూటకమని తేలింది.

ఉమ్మడి రాష్ట్రంలో జీవనదిని మురికికూపంలా మారిస్తే.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏకంగా 'రియల్'కూపంగా మార్చేందుకు రంగం సిద్ధం చేసినట్టు తెలుస్తున్నది. తొలుత థేమ్స్ తరహా అభివృద్ధి అంటూ మూసీ సుందరీకరణ రాగాన్ని అందుకున్న రాష్ట్ర ప్రభుత్వం చివరకు దక్షిణ కొరియాలోని చుంగ్ చై చున్ అనే పిల్ల కాల్వ పక్కన ఉన్న ఆకాశహర్మ్యాలను చూపించింది. ఇందుకు మరింత బలాన్ని చేకూర్చేలా ప్రపంచ బ్యాంకుకు ఇచ్చిన ప్రాథమిక ప్రాజెక్టు నివేదికలో భారీ ఎత్తున రియల్ పెట్టుబడులను ఆకర్షిస్తామని పేర్కొనడంతో రేవంత్ సర్కారు చెప్తున్న పునరుజ్జీవన కథలన్నీ కట్టుకథలేనని తేలిపోయింది.

జీవనదికి పూర్వ వైభవాన్ని తీసుకురావడం వరకు సరే... కానీ ఆ సాకుతో పేద, మధ్యతరగతిని పరీవాహకం నుంచి వెళ్లగొట్టేది అక్కడ రియల్ ఎస్టేట్ దందా కోసమా? ఇప్పుడిదే మిలియన్ డాలర్ల.. కాదు కాదు.. లక్షా యాభైవేల కోట్ల ప్రశ్న!

**1.50 లక్షల కోట్లు** సీఎం చెప్తున్నట్టు ప్రాజెక్టు వ్యయం

**16,000*** మూసీ తీరంలో కూల్చివేత కోసం రెడ్‌మార్కింగ్ చేసిన ఇండ్లు

ఇప్పటివరకు కూల్చిన ఇండ్లు **170**



- మూసీ సుందరీకరణతోపాటు రియల్ ఎస్టేట్ అభివృద్ధికే ప్రభుత్వం పెద్దపీట!
- ప్రపంచ బ్యాంక్‌కు ఇచ్చిన ప్రాథమిక నివేదికలో రేవంత్ సర్కార్ సుస్పష్టం
- ప్రాజెక్టు కార్యకలాపాల్లో 'కమర్షియలైజేషన్' ఒకటని పీపీఆర్‌లో తేటతెల్లం
- ఫైనాన్స్ ఎలిమెంట్ సెక్షన్-8(బీ)లో రెండుసార్లు 'రియల్ ఎస్టేట్' ప్రస్తావన
- పేదలను తరలించి మూసీ పరీవాహకం కార్పొరేట్‌కు కట్టబెట్టేలా పథక రచన
- అందుకే ఎఫ్‌టీఎల్, బఫర్‌లోని పేద, మధ్యతరగతి కుటుంబాల తరలింపు
- నది పొడవునా రియల్ వ్యాపారానికి కేంద్ర ప్రభుత్వం అనుమతినిస్తుందా?



హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, డిసెంబరు 25 (నమస్తే తెలంగాణ): గత ఏడాది కాలంగా మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న హైడ్రామా ఎట్టకేలకు రియల్ డ్రామానేనని స్పష్టమైంది. కనీసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారు కాకుండానే నిరుపేదల ఇండ్లను కూల్చివేసేంది. దాదాపు 16వేల ఇండ్ల వరకు రెడ్ మార్కింగ్ చేసిన అధికారులు... అందులో 170 ఇండ్లకు పైగా కూల్చివేశారు. దీంతో పాటు మిగతా నివాసాల కూల్చివేతకు కూడా భారీఎత్తున రంగం సిద్ధం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకత పెద్ద ఎత్తున రావడంతో పురోగతిలో స్తబ్దత నెలకొంది. దీనికి అదనంగా ఏకంగా రూ.1.50 లక్షల కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నట్టు స్వయానా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో మూసీ నది పరీవాహకంలో ఏం జరుగబోతున్నది? అంటూ తెలంగాణ సమాజం ఒక్కసారిగా అవాక్కైంది. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా నెలల వ్యవధి లోనే ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం లక్ష కోట్లు ఎగబాకడంపై భారీఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీంతో దిద్దుబాటు చర్యల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశాన్ని నిర్వహించి... అసలు సుందరీకరణ కానే కాదు! మూసీ నది పునరుజ్జీవనం అంటూ సెలవిచ్చారు. మురికికూపంలో ఉన్న నదిని కాపాడుదామనుకుంటే ఇదెక్కడి గాయి అంటూ ఎదురుదాడి చేశారు. నదిలో స్వచ్ఛమైన గోదావరి జలాలు పారించేందుకే ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలోని నిర్మాణాలను తొలగించనున్నట్టు చెప్పారు. దిగువన ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పాదయాత్ర కూడా చేపట్టారు. మరోవైపు మంత్రులు, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు కూడా మూసీ నదిని బాగు చేస్తామే తప్ప ఇందులో రియల్ ఎస్టేట్ యావ లేదని ప్రకటనలు చేశారు. 'మన హైదరాబాద్‌లో కూడా సియోల్ నగరానికి ఉన్న విధంగానే ఒక నది › 2వ పేజీలో

## డిగ్రీ థర్డ్ ఇయర్‌లో లాంగ్వేజెస్‌కు టాటా

ఇక నుంచి కేవలం కోర్ సబ్జెక్టులే

ఫస్ట్, సెకండియర్‌లోనే లాంగ్వేజెస్

ఉన్నత విద్యామండలి నిర్ణయం
› 6



## కుప్పకూలిన విమానం 40 మంది దుర్మరణం

అజర్‌బైజాన్‌లో విషాదం
› 8

## ఉత్తర భారతం గజ గజ

ఢిల్లీలో రైళ్లు, విమానాలు ఆలస్యం

హిమాచల్‌ప్రదేశ్‌లో పర్యాటకులకు ఇక్కట్లు
› 8



## రెండు రోజులు వర్షాలు

బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం

వరంగల్‌లో భారీ వర్షం

తడిసిముద్దయిన ధాన్యం
› 2

- సమగ్ర శిక్ష ఉద్యోగుల నిర్బంధం




ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మెదక్ కలెక్టరేట్ ఎదుట 15 రోజులుగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. బుధవారం రేవంత్‌రెడ్డి మెదక్ పర్యటన నేపథ్యంలో వీరి నిరసన శిబిరాన్ని రూరల్ పోలీసులు బలవంతంగా తొలగించి, ఉద్యోగులను పోలీస్ స్టేషన్‌కు తరలించి నిర్బంధించారు. పోలీసుల తీరును నిరసిస్తూ ఉద్యోగులు స్టేషన్‌లోనే బైఠాయించి సర్కార్‌కు వ్యతిరేకంగా నినదించారు.

## ఏ పనికైనా లంచమే!

రాష్ట్రంలో పెచ్చుమీరిన అవినీతి.. ఏడాది పాలన బాగాలేదు

యూత్ ఫర్ యాంటీ కరప్షన్ తెలంగాణ సర్వేలో వెల్లడి

నివేదిక విడుదలచేసిన సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ




హైదరాబాద్, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అవినీతి బాగా పెరిగిపోయిందని, ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ పని జరగాలన్నా లంచం ఇవ్వాల్సిన పరిస్థితులు దాపురించాయని, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన ఏమాత్రం బాగాలేదని ప్రజలు అభిప్రాయపడ్డారు. అవినీతి పెరిగిపోవడానికి ప్రధాన కారణం ఉద్యోగులు, రాజకీయనాయకులేనని స్పష్టంచేశారు. తాము › 2వ పేజీలో



## జైల్లో పెట్టించి సీఎం పైశాచికానందం

- లగచర్ల ఘటనలో నాపై తప్పుడు కేసు
- వారెంట్ లేకుండానే అరెస్ట్ చేశారు
- తప్పు చేయకున్నా 37 రోజులు జైలు
- కేటీఆర్ చెప్తేనే దాడి చేయించినట్టు ఎఫ్‌ఐఆర్‌లో వాళ్లే రాసుకున్నారు
- నాకు చదివేంత టైం కూడా ఇవ్వలేదు
- ఈ కేసులో కేటీఆర్‌నూ ఇరికించే కుట్ర
- ప్రజల కోసం పోరాడుతున్న కేటీఆర్‌ను జైలుకు పంపాలన్నది రేవంత్ ఆలోచన

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి
› 3



## తూర్పు ఆఫ్ఘనిస్థాన్‌పై పాక్ వైమానిక దాడులు

- పక్తికా ప్రావిన్స్‌లో 46 మంది దుర్మరణం
- మృతులంతా వజీరిస్తానీ శరణార్థులే
- ప్రతీకారం తీర్చుకుంటామన్న తాలిబన్లు
- టీటీపీ దాడులతో ఉద్రిక్తత మొదలు › 8

